పొగ..ఆరోగ్యానికి పగ

- ఉత్తరాంధ్రలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు
- నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

మహారాణిపేట: పొగాకు వినియోగం కారణంగా ఉత్తరాంధ్రలో క్యాన్సర్ కేసులు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సిగరెట్లు, బీడీలతో పాటు అడ్డపొగాకు, జర్దా, ఖైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తుల వాడకం నోటి, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్లకు ప్రధాన కారణంగా మారుతోందని వారు పేర్కొంటున్నారు. విశాఖలోని ఆస్పత్రులకు ప్రతి నెలా వందల సంఖ్యలో పొగాకు సంబంధిత క్యాన్సర్ రోగులు చికిత్స కోసం వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు, మత్స్యకారుల్లో అడ్డపొగాకు వినియోగం అధికంగా ఉందని, ఇది నోటి, నాలుక, గొంతు, ఆహారనాళం క్యాన్సర్లకు దారితీస్తోందని హెచ్చరించారు. అలాగే ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసుల్లో 80 నుంచి 85 శాతం వరకు పొగతాగడమే ప్రధాన కారణమని వైద్య నిపుణులు పేర్కొన్నారు. పొగతాగేవారితో పాటు పరోక్షంగా పొగ పీల్చే

పిల్లలు, మహిళల్లో కూడా శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని తెలిపారు. ఆదివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యువత, విద్యార్థులు, గ్రామీణ ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని వైద్యులు సూచించారు. పొగాకు అలవాటును మానుకోవడం ద్వారా క్యాన్సర్, గుండెజబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

అవగాహన పెరగాలి

పొగాకు వినియోగం వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య, సామాజిక, ఆర్థిక, పర్యావరణ దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పొగాకు వినియోగం నోటి క్యాన్సర్‌కు ప్రధాన కారణంగా మారుతుండగా, ఇతర రకాల క్యాన్సర్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రతి ఒక్క రూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. రాబోయే తరాలను పొగాకు, నికోటిన్ వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు సమాజం మొత్తం కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

–డాక్టర్ రవి శంకర్, మేనేజింగ్ డైరెక్టర్, ఓమెగా క్యాన్సర్ ఆస్పత్రి, విశాఖపట్నం

విశాఖ ఉక్కుకు మళ్లీ మంచి రోజులు: సీఎండీ

రిటైర్ ఉద్యోగినిని సత్కరిస్తున్న సీఎండీ ప్రభాకర్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ వచ్చే మార్చి చివరి నాటికి లాభాల్లోకి వస్తుందని స్టీల్ ప్లాంట్ సీఎండీ ఎంఎస్‌వీఎస్ ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మే నెలాఖరున పదవీ విరమణ పొందుతున్న 30 మంది అధికారులు, 79 మంది కార్మికులకు శనివారం ఉక్కు యాజమాన్యం ఆధ్వర్యంలో సామూహిక వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్ అభివృద్ధి కోసం ఉద్యోగులు దాదాపు 37 ఏళ్ల పాటు ఎంతో కష్టపడ్డారని కొనియాడారు. విధుల నిర్వహణలో భాగంగా కుటుంబాలకు, పిల్లలకు తగిన సమయం కేటాయించలేకపోయారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్లాంట్ కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. తాను కూడా సాధారణ కుటుంబం నుంచే వచ్చిన వ్యక్తినని, ఉద్యోగుల సమస్యలు తనకు బాగా తెలుసని తెలిపారు. కొంత సమయం ఇస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్లాంట్ పురోగతికి ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఎ.కె. బాగ్చి, డైరెక్టర్ (కమర్షియల్) జీవీఎన్ ప్రసాద్, డైరెక్టర్ (ఫైనాన్స్) వినయ్‌కుమార్‌తో పాటు సీజీఎంలు, జీఎంలు, విభాగాధిపతులు, కార్మిక సంఘాలు, అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

వేసవి జాగ్రత్తలపై అవగాహన

జేసీఎల్ రామారావు

మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం.రామారావు

సీతంపేట: వేసవి తీవ్రత దృష్ట్యా కార్మికుల సంక్షేమం కోసం కార్మిక శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. అక్కయ్యపాలెంలోని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో భవన నిర్మాణ రంగ యజమానులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం. రామారావు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో చల్లని తాగునీరు, ప్రథమ చికిత్స సామగ్రి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐస్ ప్యాక్స్ అందుబాటులో ఉంచాలని యాజమాన్యాలను ఆదేశించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ పనులను వీలైనంత వరకు 0తగ్గించాలని సూచించారు. ప్రతి గంట పని అనంతరం ఐదు నిమిషాల విశ్రాంతి ఇవ్వడంతో పాటు కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఏపీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ టోల్‌ఫ్రీ నంబర్ 1070ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ రంగ యజమానులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

గూగుల్ డేటా సెంటర్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

సెంటర్ ఫర్ లిబర్టీ అధ్యక్షుడు చక్రవర్తి

మాట్లాడుతున్న చక్రవర్తి

బీచ్‌రోడ్డు: విశాఖలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా సెంటర్‌కు అవసరమైన నీరు, విద్యుత్ సరఫరాపై కూటమి ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సెంటర్ ఫర్ లిబర్టీ అధ్యక్షుడు నలమోతు చక్రవర్తి డిమాండ్ చేశారు. 'తెలుగు శక్తి' ఆధ్వర్యంలో శనివారం హోటల్ మేఘాలయలో ఉత్తరాంధ్ర సమస్యలు, అభివృద్ధిపై మేధోమథన సమ్మేళనం నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చక్రవర్తి మాట్లాడుతూ.. నగరావసరాలకు వాడే విద్యుత్, నీటిని గుగుల్ సెంటర్‌కు మళ్లిస్తారా? లేక డిసాలినేషన్, సొంత విద్యుత్ పద్ధతులను వాడుతారా? అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల కాలుష్య ముప్పు లేదని, ప్రత్యక్షంగా 1000 నుంచి 1500 మందికి, కేబుల్ నిర్మాణం ద్వారా పరోక్షంగానూ ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. అయితే భారీ సామర్థ్యం గల గూగుల్ సంస్థకు రూ. 20,000 కోట్ల రాయితీలు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. గతంలో లులు సంస్థ తరహాలోనే, ఇప్పుడు 'సత్వ' అనే రియల్ ఎస్టేట్ సంస్థకు 30 ఎకరాల భూమిని ఎకరా రూ. కోటిన్నర చొప్పున కారుచౌకగా కట్టబెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల భూములను ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో తెలుగు శక్తి ప్రతినిధి బీవీ రామ్, డాక్టర్ నమ్మి అప్పలరాజు యాదవ్, పెద్దాడ రమణ, డాక్టర్ పప్పూరు నికుంజ్, పెంట త్రినాథరావు పాల్గొన్నారు.

డీఎస్‌వోగా డాక్టర్ ప్రదీప్ ప్రసాద్ రాజా

పెదగంట్యాడ: జిల్లా సర్వైలెన్స్ అధికారి (డీఎస్‌వో)గా డాక్టర్ ప్రదీప్ ప్రసాద్ రాజా నియమితుల య్యారు. ఈ మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి జగదీశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం దేవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రదీప్ ప్రసాద్ రాజా, అదనపు బాధ్యతలుగా డీఎస్‌వోగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వ్యాధుల పర్యవేక్షణ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు.

నేత్ర విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు

డాబాగార్డెన్స్: వారిజా మంగమూరిపేటలోని నేత్ర విద్యాలయంలో 2026–27 విద్యా సంవత్సరానికి ఒకటి నుంచి పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం (సీఈసీ, హెచ్ఈసీ) కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నేత్ర కమిటీ అధ్యక్షుడు పీఎస్ఎన్ రాజు తెలిపారు. కనీసం 40 శాతం దృష్టి లోపం ఉన్న విద్యార్థులు మాత్రమే అర్హులని, సదరం సర్టిఫికెట్‌తో పాటు మార్కుల జాబితా, టీసీ, ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని సూచించారు. 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు హాస్టల్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఈ విద్యాలయ విద్యార్థులు రోబోటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్, స్విమ్మింగ్ పోటీల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. ప్రవేశాల వివరాలకు 9640036681, 9989695888 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

దంపతులను కాపాడిన పోలీసులు

భీమునిపట్నం: భీమిలి బీచ్ వద్ద ఆత్మహత్య చేసుకోవాలని వచ్చిన ఓ దంపతులను పోలీసులు సకాలంలో స్పందించి కాపాడారు. ఎండాడకు చెందిన కిశోర్, అతని భార్య గౌతమి కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడాలని నిర్ణయించుకుని భీమిలి బీచ్‌కు వెళ్లారు. అయితే కిశోర్ ఈ విషయాన్ని తన తల్లికి తెలియజేయడంతో ఆమె వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కిశోర్ ఫోన్ నంబర్ ఆధారంగా బీచ్ వద్దకు చేరుకున్న పోలీసులు దంపతులను అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఎస్ఐలు లలిత్ ఆదిత్య, సురేష్ కుమార్ వారికి కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అప్రమత్తతతో క్యాన్సర్‌ను జయించవచ్చు!

నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డాక్టర్ రవిశంకర్
ప్రముఖ అంకాలజిస్ట్, ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్

పొగాకు వినియోగం తగ్గితే క్యాన్సర్ భారం కూడా గణనీయంగా తగ్గుతుంది. పొగాకు వినియోగం ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్‌కు ప్రధాన కారణంగా నిలుస్తోంది. ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, స్వరపేటిక క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్‌లకు పొగాకు ప్రత్యక్ష కారణం. పొగ త్రాగేవారే కాకుండా, వారి చుట్టూ ఉండి పొగను పీల్చే వారికీ ప్రమాదం తప్పదు.

క్యాన్సర్‌కు హెచ్చరిక సంకేతాలు : నయం కాని నోటి పుండ్లు, నోటిలో లేదా మెడలో గడ్డలు, మింగడంలో ఇబ్బంది, గొంతు బొంగురుపోవడం, దీర్ఘకాలిక దగ్గు, రక్తంతో కూడిన కఫం, అసాధారణ రక్తస్రావం, ఆకస్మికంగా బరువు తగ్గడం. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరం.

ముందస్తు గుర్తింపే ప్రాణ రక్షణ: క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ఫలితాలు చాలా మెరుగ్గా ఉంటాయి. మొదటి దశలో గుర్తించిన క్యాన్సర్ కేసుల్లో 90 శాతం వరకు, రెండో దశలో గుర్తించిన కేసుల్లో 70 శాతం వరకు పూర్తిగా నయం చేసే అవకాశం ఉంది. దీనిని ఎంత త్వరగా గుర్తించగలిగితే నయం చేయడానికి అంత ఎక్కువ అవకాశాలు ఉంటాయి.

ఆరోగ్యకర జీవనశైలితో క్యాన్సర్‌కు దూరంగా పొగాకు ఉత్పత్తులను పూర్తిగా మానేయాలి. మద్యం సేవనాన్ని నివారించాలి. పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవాలి. అవసరమైన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఎటువంటి లక్షణాలు కనిపించినా అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

డా॥ బి.రవిశంకర్ (అంకాలజిస్ట్)
MD (CMC Vellore) DNB (RT)
MRCP, ECMO (Med. Onc)
FESTRO (Rad Onc.) PDCR, OCTT, MBA
Managing Director: OMEGA Hospitals

మీ కుటుంబానికి మీరు అమూల్యం: పొగాకు అలవాటు కేవలం మీ ఆరోగ్యాన్నే కాదు, మీ కుటుంబ భవిష్యత్తునూ ప్రభావితం చేస్తుంది. ఈ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకుకు శాశ్వతంగా వీడ్కోలు పలికి, ఆరోగ్యకరమైన జీవనానికి నాంది పలుకుదాం.

'పొగాకును మానండి... క్యాన్సర్‌ను నివారించండి... జీవితాన్ని కాపాడండి.'

ఇటువంటి వ్యాధులకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే లేదా ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. సెల్: 9849123256.

ADVT

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం – 530003. మొబైల్: 9831200669.

చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)తో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద చరాస్తుల అమ్మకము కొరకు వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న చరాస్తులను భౌతికంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" తేది.16.06.2026న** అమ్మబడును. సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన దిగువ తెలిపిన లోను ఖాతాల బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు.

స్టాకుల వివరములు: 1). సాంకేతిక నివేదిక తేది.10.05.2026 ప్రకారం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ రెగ్యులేషన్స్‌కు అనుగుణంగా లేని, విజయనగరం జిల్లా, గొట్లాం గ్రామం, సర్వే నెం.లు 51/1, 52/2బి, 51/3, 54/1, 54/2, 54/4 వద్ద గల గోడౌన్‌లో ఉన్న **9 సంవత్సరాల పాత నిల్వకు చెందిన పెంకుతో కూడిన పచ్చి జీడిపప్పు. 2).** సాంకేతిక నివేదిక తేది.10.05.2026 ప్రకారం **FSSR (ప్యాకేజింగ్)** రెగ్యులేషన్స్ 2011కు అనుగుణంగా లేని, విజయనగరం, డెంకాడ మండలం, దాకమర్రి, మోదవలస గ్రామం, సర్వే నెం.7 లోని మెస్సర్స్ టచ్‌స్టోన్ ప్రాజెక్ట్స్ గోదాములో ఉన్న **9 సంవత్సరాల పాత నిల్వకు చెందిన గోనె సంచులు.**

వేలం తేది మరియు సమయం : 16-06-2026 ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు PNB ARMB ఆవరణలో

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 15-06-2026, సాయంత్రం 5 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

కస్టమర్ పేరు, ఖాతా నెం. తేది.30.04.2026 నాటికి లోన్ బకాయి మొత్తం	స్టాక్ పరిమాణం, స్టాక్ రకం	రిజర్వు ధర	ధరావత్తు
శ్రీ వైష్ణవి జ్యూట్ ట్రేడర్స్ (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ బోను తిరుపతి నాయుడు) 046200PI00003615, 046200PI00003624, 046200PI00003633, 046200PI00003642, 046200PI00003651, 046200PI00003660, 046200PI00003679, 046200PI00003688, 046200PI00003697. రూ.15,64,35,830/-	2772 Metric Tonne, Raw Cashew Nuts with shell	రూ. 1,10,88,000/-	రూ. 11,08,800/-
శ్రీ వెంకట సాయి ఏజెన్సీస్ (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ సూర్య ప్రసాద్ వద్దాది) 046200PI00003493, 046200PI00003509, 046200PI00003518, 046200PI00003527, 046200PI00003536, 046200PI00003545, 046200PI00003554. రూ.16,19,23,431/-			
శ్రీ సూర్య కుమారి ఏజెన్సీ (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ పట్నాయకుని చంద్రశేఖర రావు) 046200PI00003721, 046200PI00003730, 046200PI00003749, 046200PI00003758, 046200PI00003767, 046200PI00003776, 046200PI00003785, 046200PI00003794, 046200PI00003800, 046200PI00003819. రూ.13,15,06,845/-			
శ్రీ ఆంజనేయ ట్రేడర్స్ (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ కొల్లి ఎరుకు నాయుడు) 046200PI00003235, 046200PI00003244, 046200PI00003253, 046200PI00003271, 046200PI00003280, 046200PI00003299, 046200PI00003305, 046200PI00003314, 046200PI00003323, 046200PI00003332, 046200PI00003341, 046200PI00003350, 046200PI00003369. రూ.16,26,85,884/-	1866 Metric Tonne, Jute Gunny Bags	రూ. 1,11,96,000/-	రూ. 11,19,600/-
వారాహి ట్రేడర్స్ (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ కూర్మదాసు సోమేశ్వరరావు) 046200PI00003378, 046200PI00003387, 046200PI00003396, 046200PI00003402, 046200PI00003411, 046200PI00003420. రూ.16,71,31,438/-			

వేలం నియమ నిబంధనలు:
ఈ అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లో సూచించిన నిబంధనలు & షరతులకు మరియు క్రింది తదుపరి షరతులకు లోబడి ఉంటుంది. 1. అమ్మకం 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, రీకోర్స్ లేకుండా పద్ధతిపై" నిర్వహించబడును. 2. ఆసక్తి గల బిడ్డర్లు తమ బిడ్‌లను స్వయం-ధృవీకరించిన కెవైసి పత్రాలతో పాటు, రిజర్వు ధరలో 10% ధరావత్తు (ఇఎమ్‌డి) మొత్తాన్ని **Sundry NPA A/c No.833300317118A, IFSC:PUNB0833300, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎఆర్ఎమ్‌బి విశాఖపట్నం**కు అనుకూలంగా NEFT/RTGS/ demand draft రూపంలో చెల్లిస్తూ, ఒక ప్రత్యేక సీలు చేసిన కవరులో **తేది.15.06.2026, సాయంత్రం 5 గం.ల**లోపు లేదా అంతకంటే ముందుగానే సమర్పించాలి. అర్హత పొందిన బిడ్డర్లు బహిరంగ వేలంలో పాల్గొనడానికి అనుమతించబడతారు. 3. బహిరంగ ప్రకటనలో పేర్కొన్న స్థలం, సమయం మరియు రోజున బిడ్డర్ల సమక్షంలో టెండర్లు తెరువబడతాయి మరియు బిడ్‌ల ఆధారంగా గరిష్ట బిడ్డర్ నిర్ణయించబడతారు. ఇంకా, గరిష్ట బిడ్డర్ యొక్క బిడ్‌కు వ్యతిరేకంగా తమ బిడ్‌ను పెంచడానికి ఎవరైనా అర్హత కలిగిన బిడ్డర్లు ఆసక్తి కలిగి ఉంటే, అప్పుడు నిర్ణీత వేలం సమయం లోపల బిడ్‌ల యొక్క తదుపరి పెంపుదలలు ఏవీ రానంత వరకు బహిరంగ వేలం కొనసాగించబడుతుంది. వచ్చిన గరిష్ట బిడ్‌కు వ్యతిరేకంగా బిడ్‌ను పెంచడానికి ఏ బిడ్డర్ సిద్ధంగా లేకపోతే, గరిష్ట బిడ్డర్‌ను ప్రకటించడం ద్వారా బహిరంగ వేలం ముగించబడుతుంది. 4. విజయవంతమైన బిడ్డర్ తాము సమర్పించిన ధరావత్తు (ఇఎమ్‌డి) మొత్తాన్ని మినహాయించి, బిడ్ మొత్తంలో 25% (ఇరవై ఐదు శాతం) మొత్తాన్ని అదే రోజున లేదా తదుపరి పని దినము కంటే మించకుండా డిపాజిట్ చేయాలి మరియు మిగిలిన మొత్తాన్ని వేలం తేది నుండి 15 రోజులలోపు **"The Authorized Officer, Punjab National Bank, Sundry NPA A/c No.833300317118A, IFSC :PUNB0833300, ARMB Vishakhapatnam.**కు అనుకూలంగా ఒక షెడ్యూల్డు కమర్షియల్ బ్యాంక్ ద్వారా జారీ చేయబడిన బ్యాంకర్స్ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. 5. నిర్ణీత సమయం లోపల పైన పేర్కొన్న విధంగా మొత్తాలను డిపాజిట్ చేయడంలో విఫలమైతే, విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన మొత్తం బ్యాంకు ద్వారా జప్తు చేయబడుతుంది మరియు ఆస్తికి సంబంధించి కొత్త వేలం / విక్రయం నిర్వహించే స్వేచ్ఛ అధీకృత అధికారికి ఉంటుంది & డిఫాల్ట్ అయిన బిడ్డర్‌కు జప్తు చేసిన మొత్తంపై మరియు ఆస్తిపై ఎలాంటి హక్కు లేదా క్లెయిమ్ ఉండదు. 6. గోడౌన్‌లో అందుబాటులో ఉన్న మొత్తం స్టాక్ కొరకు వేలం నిర్వహించబడుతుంది మరియు కాబోయే బిడ్డర్లకు విడుదల ఉత్తర్వులు జారీ చేయబడతాయి. 7. ఆసక్తి గల బిడ్డర్లు వేలంలో పాల్గొనడానికి ముందు **తేది.08.06.2026న** స్టాక్‌ను పరిశీలించవచ్చు. 8. నిర్ణయించిన రిజర్వు ధర కంటే తక్కువకు ఎలాంటి విక్రయం నిర్వహించబడదు. ఈ విషయంలో బ్యాంక్ నిర్ణయమే చట్టబద్ధమైనది/ అంతిమమైనది. 9. విజయం సాధించని బిడ్డర్లకు వారు పాల్గొన్న తేదీ నుండి 7 రోజులలోపు ధరావత్తు మొత్తాన్ని తిరిగి చెల్లించబడుతుంది మరియు బిడ్డర్లు ఎటువంటి వడ్డీ, ఖర్చులు, వ్యయాలు మరియు ఇతర ఛార్జీలను (ఏవైనా ఉంటే) క్లెయిమ్ చేయడానికి అర్హులు కారు. 10. మొత్తం సొమ్ము చెల్లించిన తర్వాత విజయవంతమైన బిడ్డర్ పేరు మీద విక్రయం ధృవీకరించబడుతుంది & స్టాక్ విడుదల ఉత్తర్వు జారీ చేయబడుతుంది. 11. విజయవంతమైన బిడ్డర్ బ్యాంకుకు పూర్తి చెల్లింపు చేసిన తేదీ నుండి 30 రోజులలోపు విక్రయించిన స్టాక్‌ను గోడౌన్ నుండి తరలించాలి. లేని పక్షంలో, విజయవంతమైన బిడ్డర్ గోడౌన్ కీపర్‌కు డెమరేజ్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. విజయవంతమైన బిడ్డర్ మొత్తం చెల్లింపు చేసిన 30 రోజులలోపు స్టాక్‌ను తరలించకపోతే, అటువంటి విక్రయించిన స్టాక్‌కు బ్యాంక్ ఎటువంటి బాధ్యత వహించదు. 12. అన్ని చట్టబద్ధమైన బకాయిలు, జీఎస్‌టీతో సహా పన్నులు, లేబర్ ఛార్జీలు, లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా, బరువు తూకం మరియు అన్ని ఇతర అనుషంగిక ఖర్చులు పూర్తిగా విజయవంతమైన బిడ్డర్ మాత్రమే భరించాలి. 13. విజయవంతమైన బిడ్డర్ బ్యాంక్ అధికారుల పర్యవేక్షణలో స్టాక్‌ను తరలించడానికి తన సొంత మానవ వనరులు, లాజిస్టిక్స్ మరియు రవాణా ఏర్పాట్లను చేసుకోవాలి మరియు రోజువారీ తరలింపు వివరాలను సమర్పించాలి, అలాగే 30 రోజులలోపు తరలింపును పూర్తి చేయాలి, అలా చేయని పక్షంలో, మిగిలిన స్టాక్‌ను విజయవంతమైన బిడ్డర్ యొక్క రిస్క్‌పై పారద్రోలడానికి/విక్రయించడానికి బ్యాంకుకు హక్కు ఉంటుంది. 14. ఆసక్తి గల పక్షాలు నిర్ణీత తేదీన స్టాక్‌ను పరిశీలించవచ్చు మరియు బిడ్డింగ్‌లో పాల్గొనడానికి ముందు స్టాక్ యొక్క పరిమాణం, నాణ్యత మరియు పరిస్థితి పట్ల తమను తాము సంతృప్తి పరచుకోవచ్చు. 15. బ్యాంకుకు లేదా దాని అధీకృత అధికారికి తెలియని ఎటువంటి ఎన్‌కంబరెన్స్, చట్టబద్ధమైన బాధ్యత లేదా మూడవ పక్షం క్లెయిమ్‌లకు బ్యాంక్ లేదా దాని అధీకృత అధికారి బాధ్యత వహించరు, మరియు దాని వల్ల ఉత్పన్నమయ్యే ఎటువంటి నష్టం, క్లెయిమ్, డిమాండ్ లేదా విచారణల నుండి ఆసక్తి గల పక్షాలు బ్యాంకుకు / అధీకృత అధికారికి నష్టపరిహారం చెల్లించాలి మరియు వారిని నష్టభయం లేకుండా రక్షించాలి. 16. ఎటువంటి కారణం తెలుపకుండానే ఏ తేదీనైనా వేలం విచారణలను రద్దు చేయడానికి లేదా ముగించడానికి లేదా వాయిదా వేయడానికి లేదా పాక్షిక మార్పులు చేయడానికి బ్యాంకుకు సంపూర్ణ హక్కు ఉంది. ఈ విషయంలో బ్యాంక్ నిర్ణయమే అంతిమమైనదిగా పరిగణించబడుతుంది.

సం/- అధీకృత అధికారి,
తేది : 27-05-2026, ప్రదేశం : విశాఖపట్నం — పంజాబ్ నేషనల్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్)

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 **ఋణగ్రహీత : శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి,** భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి. నెం.30-82-1/29, ఫ్లాట్ నెం.29 పార్ట్, టి.ఎస్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం – 530044. **వేరొక చిరునామా: శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి,** భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి.నెం.2-38/1, రామాలయం వీధి, చౌడువాడ, కె.కోటపాడు – 531034. **వేరొక చిరునామా: శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి,** భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి.నెం.30-83-20, కణితి రోడ్డు, ఆర్‌హెచ్ కాలనీ, వడ్లపూడి, విశాఖపట్నం – 530046. **శ్రీ సిరిమిశెట్టి పోతురాజు,** తండ్రి : అప్పన్న, డి. నెం.30-82-1/29, ఫ్లాట్ నెం.29 పార్ట్, టి.ఎస్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం – 530044. **వేరొక చిరునామా: శ్రీ సిరిమిశెట్టి పోతురాజు,** తండ్రి :అప్పన్న, డి.నెం.2-38/1, రామాలయం వీధి, చౌడువాడ, కె.కోటపాడు – 531034. **వేరొక చిరునామా: శ్రీ సిరిమిశెట్టి పోతురాజు,** తండ్రి: అప్పన్న, డి.నెం.30-83-20, కణితి రోడ్డు, ఆర్‌హెచ్ కాలనీ, వడ్లపూడి, విశాఖపట్నం – 530046. **డిమాండ్ నోటీసు తేది: 05-04-2024**
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.04.04.2024 నాటికి రూ.43,98,296/- + తేది.05.04.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.25-05-2026 నాటికి రూ.56,53,091.48 పై + తేది.26.05.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు:
పెదగంట్యాడ ఎస్.ఆర్.ఓ వద్ద రిజిస్టరు కాబడిన తేది.21.11.2012 నాటి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2618/2012 ప్రకారం శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీదేవి, భర్త : సిరిమిశెట్టి పోతురాజు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: విశాఖపట్నం, పెద గంట్యాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, జీవిఎమ్‌సి పరిధి, వడ్లపూడి గ్రామం, తిరుమల నగర్, రోడ్ నెం.3 వద్ద, సర్వే నెం.60/2 లోని ఫ్లాట్ నెం.29 పార్ట్ (అప్రూవ్ వుడా లే అవుట్ బిఎల్‌పి నెం.36/92, ఎల్‌పి నెం.23/96)తో కూడిన మొత్తం 267 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తరం వైపు 133.33 చ॥గ॥లు లేదా 111.481 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు డోర్ నెం.30-82-1/29తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఎమ్.వి. ప్రసాద్ గారి భవనం, **దక్షిణం** : ఇట్ల అనూరాధ గారికి చెందిన ఆస్తి, **పడమర** : 33 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు. **స్థలం కొలతలు : తూర్పు వైపు**: 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, **దక్షిణం వైపు** : 40 అ॥లు లేదా 12.19 మీ॥లు, **పడమర వైపు**: 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, **ఉత్తరం వైపు** : 40 అ॥లు లేదా 12.19 మీ॥లు.
గమనిక : ఋణగ్రహీత తేది.19.04.2025న ఎస్.ఎ. నెం.251/2025 డిఆర్‌టి, విశాఖపట్నంలో దాఖలు చేసినారు. కానీ, స్టే లేదు.

రిజర్వు ధర : రూ.99,50,000/- | ధరావత్తు : రూ.9,95,000/- | బిడ్ పెంపుదల : రూ.50,000/-

2 **ఋణగ్రహీత(లు): మెస్సర్స్ శ్రీ సంపత్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ తన్నీరు హరి ప్రసాద్‌రావు,** డోర్ నెం.1-8-23, ఫ్లాట్ నెం.34, సెక్టార్ 5, యంవిపి కాలనీ, విశాఖపట్నం-530017. **శ్రీ తన్నీరు హరిప్రసాద్ రావు,** డోర్ నెం.1-8-23, ఫ్లాట్ నెం.34, సెక్టార్-5, యంవిపి కాలనీ, విశాఖపట్నం-530017. **వేరొక చిరునామా: శ్రీ తన్నీరు హరి ప్రసాద్‌రావు,** డోర్ నెం.4-9-518, వినాయక నగర్ కాలనీ, కమ్యూనిటీ హాల్ దగ్గర, హయత్ నగర్, కె.వి.రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-501505, **శ్రీ గుంజి హనుమంత రావు,** తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, డోర్ నెం.1-8-23, ఫ్లాట్ నెం.34, సెక్టార్-5, యంవిపి కాలని, విశాఖపట్నం-530017. **శ్రీమతి గుంజి శివమ్మ,** భర్త: హనుమంతరావు, డోర్ నెం.1-8-23, ఫ్లాట్ నెం.34, సెక్టార్-5, యంవిపి కాలని, విశాఖపట్నం-530017. **డిమాండ్ నోటీసు తేది:13-02-2020**
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.31-01-2020 నాటికి రూ.4,96,86,740.80 పై+ తేది.01.02.2020 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.25-05-2026 నాటికి రూ.8,68,26,857/- + తేది.26.05.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తుల వివరములు:
ఆస్తి-1: శ్రీమతి గుంజి శివమ్మ గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : విశాఖపట్నం జిల్లా, మధురవాడ యస్ఆర్‌ఓ, జివియమ్‌సి పరిధి, మధురవాడ గ్రామం మరియు రూరల్ మండలం, పట్టా నెం.37, సర్వే నెం.171/3పి లోని ప్లాట్ నెం.09తో 317.19 చ॥గ॥లు లేదా 265.171 చ॥మీ॥ల నివాస స్థలం శ్రీమతి గుంజి శివమ్మ, భర్త: హనుమంతరావు గారి పేరున కలదు. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.7229/2014, తేది.03.12.2014 ప్రకారం). స్థలమునకు హద్దులు: సేల్ డీడ్ ప్రకారం: తూర్పు**: ఎమ్. నాగరత్నం గారి ప్లాట్ నెం.10లోని ఖాళీ స్థలం, **దక్షిణం:** 6 అ॥ల రోడ్డు, **పడమర:** ఐ. రాధా దేవి గారి ప్లాట్ నెం.8లోని ఖాళీ స్థలం, **ఉత్తరం:** జి. అప్పారావు గారికి చెందిన భూమి. **వాస్తవంగా హద్దులు : తూర్పు:** ఇతరుల ఇల్లు, **దక్షిణం:** 6 అ॥ల దారి, **పడమర:** ప్లాట్ నెం.8లోని ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఇతరుల భవనం.

రిజర్వు ధర : రూ.1,34,00,000/- | ధరావత్తు : రూ.13,40,000/- | బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఆస్తి-2: శ్రీ గుంజి హనుమంతరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: విశాఖపట్నం జిల్లా, మధురవాడ యస్ఆర్‌ఓ, జివియమ్‌సి పరిధి, మధురవాడ గ్రామం మరియు రూరల్ మండలం, పట్టా నెం.37, సర్వే నెం.171/3పి లోని ప్లాట్ నెం.08తో 257.33 చ॥గ॥లు లేదా 215.127 చ॥మీ॥ల నివాస స్థలం శ్రీ గుంజి హనుమంతరావు, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య గారి పేరున కలదు. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.7230/2014, తేది. 03.12.2014 ప్రకారం) స్థలమునకు హద్దులు: సేల్ డీడ్ ప్రకారం: తూర్పు:** ఆర్. గీతా దేవి గారి ప్లాట్ నెం.9లోని ఖాళీ స్థలం, **దక్షిణం:** 6 అ॥ల రోడ్డు, **పడమర:** 13 అ॥ల రోడ్డు, **ఉత్తరం:** జి. అప్పారావు గారికి చెందిన భూమి. **వాస్తవంగా హద్దులు : తూర్పు:** జి. శివమ్మ గారి ఖాళీ ప్లాట్ నెం.9, **దక్షిణం:** 6 అ॥ల దారి, **పడమర:** 13 అ॥ల రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ఖాళీ భూమి.

రిజర్వు ధర : రూ.1,09,00,000/- | ధరావత్తు : రూ.10,90,000/- | బిడ్ పెంపుదల : రూ.50,000/-

గమనిక : ఋణగ్రహీత తేది.21.01.2026న డిఆర్‌టి, విశాఖపట్నం నందు ఎస్.ఎ.నెం.25/2026 దాఖలు చేసినారు. కానీ, స్టే లేదు.

ఇ-వేలం తేదీ : 23-06-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:01-06-2026 నుండి 22-06-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) **ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:25-05-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఎసిపిసి-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం – 530003. Email : sbi.05251@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. శ్రీనివాసరావు (అధీకృత అధికారి), మొబైల్ నెం.80743 66181, ఆస్తి తనిఖీ కొరకు : 91003 49279 & 92466 11933

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి**గా దిగువ సంతకందారు **భౌతిక స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత మరియు హామీదారులు: శ్రీ బోను తిమ్మూర్తులు, తండ్రి: శ్రీ సూర్యనారాయణ (లేటు), డి.నెం.1-51-8/2, సెక్టార్-1, ఎంవిపి కాలనీ, ఇసుకతోట రోడ్డు, బ్లాక్ & వైట్ హోటల్ దగ్గర, విశాఖపట్నం-530017, **వేరొక చిరునామా: శ్రీ బోను త్రిమూర్తులు,** తండ్రి: సూర్యనారాయణ (లేటు), ఫ్లాట్ నెం.303, "బూరుగుపల్లి విభ" లోని రెండవ అంతస్తు, ప్లాటు నెంలు.24, 23/1 & 23/2, మధురవాడ, విశాఖపట్నం-530048. **శ్రీమతి బోను రామలక్ష్మి,** భర్త: శ్రీ బోను తిమ్మూర్తులు, డి.నెం.1-51-8/2, సెక్టార్-1, ఎంవిపి కాలనీ, ఇసుకతోట రోడ్డు, బ్లాక్ & వైట్ హోటల్ దగ్గర, విశాఖపట్నం-530017, **వేరొక చిరునామా: శ్రీమతి బోను రామలక్ష్మి,** భర్త: శ్రీ బోను తిమ్మూర్తులు, ఫ్లాట్ నెం.303, "బూరుగుపల్లి విభ" లోని రెండవ అంతస్తు, ప్లాటు నెంలు.24, 23/1 & 23/2, మధురవాడ, విశాఖపట్నం-530048. **డిమాండ్ నోటీసు తేది: 09-01-2026**
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.09-01-2026 నాటికి రూ.40,17,901/- + తేది.10.01.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.21-05-2026 నాటికి రూ.40,76,043/- + తేది.22.05.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు: మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సర్వే నెం.15/2ఎ పార్టు & 15/4ఎ, టి.డి.నెం.2666, జిరాయితీ పట్టా నెం.61, ప్లాటు నెంలు.24, 23/1 మరియు 23/2లోని మొత్తం 881.61 చ॥గ॥లు లేదా 737.140 చ॥మీ॥లు స్థలం అందు 64 చ॥గ॥లు లేదా 53.512 చ॥మీ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో "బూరుగుపల్లి విభ", రెండవ అంతస్తులోని 1610 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో కలిపి) మొత్తం బిల్టప్ ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్‌పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.303 (కార్పెట్ ఏరియా 1062.875 చ॥అ॥లు, ప్లింత్ ఏరియా 1288 చ॥అ॥లుతో గల) యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.22, **దక్షిణం** : సర్వే నెం.15/4లోని భూమి, **పడమర:** ఎం.కె.వేద అపార్ట్‌మెంట్ భవనం, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు: తూర్పు** : 91.57 అ॥లు లేదా 27.92 మీ॥లు, **దక్షిణం:** 82.98 అ॥లు లేదా 25.30 మీ॥లు, **పడమర** : 95.97 అ॥లు లేదా 29.26 మీ॥లు, **ఉత్తరం** : 88.75 అ॥లు లేదా 26.06 మీ॥లు. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.303కు హద్దులు: తూర్పు** : సెట్‌బ్యాక్ కోసం ఓపెన్ స్పేస్, **దక్షిణం** : కామన్ కారిడార్ మెట్లు లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెంలు.301 & 302, **పడమర:** సెట్‌బ్యాక్ కోసం ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : సెట్‌బ్యాక్ కోసం ఓపెన్ స్పేస్. **(సేల్ డీడ్‌నెం.3005/2018, తేది:25.06.2018, యస్ఆర్ఓ, మధురవాడ ప్రకారం)**

రిజర్వు ధర : రూ.61,56,000/- | ధరావత్తు : రూ.6,15,600/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 08-07-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది: 01-06-2026 నుండి 07-07-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) **ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డరు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 21-05-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8985867892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : శ్రీ శ్రవణం వెంకట కనక రత్నం రామకిషోర్, తండ్రి : ఎస్.పి. రామారావు, డి.నెం.27-1-14/1, ఫ్లాట్ నెం.6, సంద్రవానిపాలెం, శ్రీనగర్, చినగంట్యాడ, వరుణ్ మోటార్స్ ఎదురుగా, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ – 530026. **వేరొక చిరునామా: శ్రీ శ్రవణం వెంకట కనక రత్నం రామకిషోర్,** తండ్రి : ఎస్.పి. రామారావు, ఫ్లాట్ నెం.4సి, డి.నెం.10-12-8/54సి, కంచర్ల ప్యారడైజ్, రెడ్‌నమ్ గార్డెన్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ – 530002. **శ్రీమతి శ్రవణం అనూష,** భర్త : శ్రీ శ్రవణం వెంకట కనక రత్నం రామకిషోర్, డి.నెం.27-1-14/1, ఫ్లాట్ నెం.6, సంద్రవానిపాలెం, శ్రీనగర్, చినగంట్యాడ, వరుణ్ మోటార్స్ ఎదురుగా, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ – 530026. **వేరొక చిరునామా: శ్రీమతి శ్రవణం అనూష,** భర్త : శ్రీ శ్రవణం వెంకట కనక రత్నం రామకిషోర్, ఫ్లాట్ నెం.4సి, డి.నెం.10-12-8/54సి, కంచర్ల ప్యారడైజ్, రెడ్‌నమ్ గార్డెన్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ – 530002. **డిమాండ్ నోటీసు తేది: 09-08-2024**
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.09.08.2024 నాటికి రూ.66,69,405/- + తేది.10.08.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.26-05-2026 నాటికి రూ.77,59,180.41 పై + తేది.27.05.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1910/2001, తేది.09.08.2001 ప్రకారం శ్రవణం వెంకట కనకరత్నం రామకిషోర్ గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గాజువాక మండలం, గాజువాక మున్సిపల్ పరిధిలో, చినగంట్యాడ గ్రామం, శ్రీనగర్, సర్వే నెం.119/11 లోని బిల్డింగ్ ప్లాన్ ప్రొసీడింగ్స్ అప్రూవల్ నెం.102/01/G, Dt.13.09.2001 మరియు BPS No.00621/Zone-V/Ward No.61, Dt.03.10.2009 ప్రకారం ఆమోదం పొంది అసెస్మెంట్ నెం.1086364671తో, డి.నెం.27-1-14/1తో గల ఆర్‌సిసి భవనంతో కూడిన 278 చ॥గ॥లు లేదా 232.444 చ॥మీ॥ల విస్తీర్ణంలో ప్లాట్ నెం.6తో గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు:** 24 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 24 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : పెద్దాడ రామచంద్రరావు గారికి చెందిన స్థలం, **ఉత్తరం** : జి. రామకృష్ణారావు గారికి చెందిన స్థలం.
తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు: విశాఖపట్నం వద్ద గల డిఆర్‌టి నందు మూడవ పార్టీ వారు ఎస్.ఎ.నెం.579/2025ను దాఖలు చేశారు. అయితే స్టే లేదు. **తనఖాదారు బ్యాంకు నుండి అనుమతి తీసుకోకుండా, బ్యాంకుకు తనఖా / ఛార్జ్ చేయబడిన ఆస్తిని దిగువ పార్టీలకు విక్రయించారు.**
1. పెదగంట్యాడ ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టరు కాబడిన తేది.31.12.2020 నాటి డాక్యుమెంట్ నెం.6061/2020 ద్వారా సిరిపురపు వీర వెంకట రామచంద్రరావు గారికి.
2. పెదగంట్యాడ ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టరు కాబడిన తేది.07.03.2023 నాటి డాక్యుమెంట్ నెం.1400/2023 ద్వారా గనిరెడ్డి గోవిందరావు గారికి.
3. పెదగంట్యాడ ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టరు కాబడిన తేది.07.03.2023 నాటి డాక్యుమెంట్ నెం.1399/2023 ద్వారా గనిరెడ్డి సత్యరావు గారికి.

రిజర్వు ధర : రూ.1,38,00,000/- | ధరావత్తు : రూ.13,80,000/- | బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఇ-వేలం తేదీ : 23-06-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:01-06-2026 నుండి 22-06-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) **ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:26-05-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా